# సుందరి పెళ్ళి

## ఆకుండి నారాయణమూర్తి

మా తాతయ్యకు కథలు వ్రాయడం చేత కాదుగాని, చెప్పడంమాత్రం బాగా చేతనవును మా తాతయ్య కథ చెపితే ఎవ్వరైనాసరే ఎంతో ఉత్కంఠతో "ఊ" కొట్టక తప్పదు. అది ఏ రకమైన శిల్పమో నాకు తెలియదు గాని అతను కథ చెప్పడం పూర్తయేటంత వరకూ ఎంతో కుతూహలంతో వినాలనిపిస్తుందెవరికైనా.

అవాళ మా తాతయ్యనడిగేను, "తాతయ్యా ఇవాళ నామనస్సేం బాగులేదు, ఓ మంచి కథ చెప్పు" అని.

"ఇవాళ మనింటికి పెళ్ళి చూపులకు వచ్చిన వాళ్ళకి కూడా సుందరి నచ్చలేదట ....ఇహ సుందరి ఎవ్వరికీ నచ్చదేమోనని నాబెంగ. అందుకనే నా మనస్సేం బాగులేదు". అని సమాధానమిచ్చేను.

నా మొదటి కూతురు. రెండో కూతురు పెళ్ళీడు రాకముందే చచ్చిపోవడం వల్ల నేను బ్రతికిపోయేను. వాళ్ళు చావక పోయినట్లయితే వాళ్ళకి పెళ్ళిళ్ళు చెయ్యడం కోసం నేనీసరికి చచ్చుండేవాడిని!....ఇప్పుడు నా మూడో కూతురైన సుందరికి పెళ్ళి చెయ్యలేక చస్తున్నాను. పేరుకు తగ్గట్టు సుందరి కాస్తా సుందరంగా ఉంటుంటే ఎప్పుడైనా దాన్ని ఎవడో ఒకడు పెళ్ళి చేసుకుంటాడనే ధైర్యం నాకుండేది కాని సుందరి నాకన్నా అందవికారంగా ఉంటుంది ...కనీసం సుందరి నన్ను పోలి కొంత బాగుండినా యేది. నేను పొట్టిగా నలగా వుంటాను ....పారపళ్ళు. పిలికజుట్టు, కోలముక్కు, స్ఫోటకం మచ్చలు. వీటికి తోడు కుడికంటిలో పువ్వు. ఇంతకు మించి నాస్వరూపం గురించి అధికంగా వర్ణించడానికి నా మట్టుక్కి నాకే సిగుగావుంది. ఇకపోతే నా కూతురు "సుందరి" కన్నా, నేనే అందమైన వాడినని చెప్పేనుగా...అంచేత ప్రత్యేకించి సుందరి యొక్క అందచందాల గురించి వర్ణించాల్సిన అవసరం లేదనుకుంటాను.

నాకు తెల్సు: నేను నచ్చకపోయినా నా భార్య నన్ను పెళ్ళి చేసుకుందని:...అదినన్ను పెళ్ళిచేసుకుందనడంకంటే-దాని వాళ్ళంతా కలిసి దాన్ని బలవంతంగా ఒప్పించి నాకిచ్చి పెళ్ళి చేసేరనడం సబబు.

నిజం చెప్పాలంటే దాని అందానికి నేను ఎంతమాత్రం తగిన వాడిని కాను. మన ప్రాచీన సంప్రదాయం ప్రకారం "స్వయం వరం" అనే ఆచారం యీ ఆధునిక యుగంలో ఉన్నట్లయితే నన్ను "రాజేశ్వరి" పెళ్ళాడుండేది కాదు. రాజేశ్వరే కాదు: మన్మనలు ఏ వనితా పెళ్ళాడుండేది కాదు. పురుషాధిక్యతే ఆధునిక నాగరికతా లక్షణంగా వర్ధిల్లుతున్న కాలంలోని వాడిని గనుక-నాకు పెళ్ళయింది.

మగాడి ...అందులో కేవలం నెలనెలా జీతపురాళ్ళు మాత్రమే గాక, పైరాబడి వోలెడన్ని అవకాశాలున్న ఉద్యోగం చేస్తున్న వాడిని. ఇంతకంటే కావలసింది ఇంకేముంది? పెళ్ళిళ్ళ మార్కెట్‌లో నాకు కూడా చెప్పుకో తగినంత విలువ చేకూరింది. రాజేశ్వరి తల్లిదండ్రులకు నేను నచ్చేను ఆమెకు నేను నచ్చేనో లేదో ఈనాటికీ నాకు తెలీదు. తెల్సుకొనేటందుకు నేనెన్నడూ ప్రయత్నించలేదు కూడా మా పెళ్ళయి యిప్పటికి పాతికేళ్ళయింది. మొదట పుట్టిన ఇద్దరు కూతుళ్ళు చచ్చిపోయేరు సుందరి తరువాత మరి ఇదరు కూతుళ్ళు కుటుంబ నియంత్రణ యొక్క ఆవశ్యకతను స్వానుభవంతో గుర్తించేను అమలు చెయ్యడంలో అప్పటికే నేను చాలా జాప్యం చేసినందుకు నేడు నేనెంతో చింతిస్తున్నాను. అదిసరేగాని ఇప్పుడు నా తక్షణ కర్తవ్యం సుందరికి పెళ్ళి చెయ్యడం. సుందరి బి.ఎ. పాసయింది. చక్కగా పాడగలదు ఇప్పటి కప్పుడే చాలా సంబంధాలు చూసేను యథాశక్తిగా కట్నమివ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. కాని ఇంతవరకూ సుందరి ఎవ్వరికీ నచ్చలేదు సుందరికన్నా అందవికారంగా ఉన్నవాళ్ళకి సుందరి నచ్చవచ్చుననుకున్నాను. కాని అట్లాంటి వాళ్ళకు కూడా సుందరి నచ్చలేదు.

ఆవాళ నా మనస్సు ఏమీ బాగు లేకపోవడానికి ఇదే ముఖ్య కారణం. మనశ్శాంతి కోసం అవాళ తాతయ్య నేదయినా ఓ కథ చెప్పమన్నాను.

తాతయ్య నాకేసి ఎంతో ప్రేమగా చూస్తూ- "మూర్తీ! సుందరి పెళ్ళి గురించి నువ్వేమీ బెంగపెట్టుకోకు. ఆ భగవంతుడే దానికి సంబంధాన్ని కుదుర్చి పెడతాడు" అని అన్నాడు.

"ఇలా అనుకోడంలో మానసిక సంతృప్తి కొంతవరకూ ఉండవచ్చు. అదిసరే గాని తాతయ్యా. ఈసృష్టిలో ఇంతటి వైవిధ్యం వుండడానికి కారణం ఏమిటి? భవిష్యత్తులో పుట్టబోయే మనుష్యులంతా ఒకేరకమైన రూపురేఖలు, ఒకే రకమైన తెలివితేటలు కలిగుండేటట్లు-కను శాస్త్రవిజ్ఞానాన్ని ఉపయోగించి మనుష్యులను రూపొందించేంతటు శాస్త్ర

**డాక్టర్ ప్రసాద్ పదిహేడేళ్ళ క్రితం పదిహారు లక్షల రూపాయలు పుచ్చుకొని ఓ అందాలభామను పెళ్ళాడేరట! ఒక ఏడాదయేసరికి అభాగ్యకు ప్రసాద్‌తో కాపురం వచ్చ లేదట! డాక్టర్ ప్రసాద్‌కి విడాకులిచ్చేసి, ఓ అమెరికన్‌ని వివాహం చేసుకొని సైన్యానికి వెళ్ళిపోయిందట!**

వేత్తలు పూనుకుంటే ఎలావుం టుందంటావు" అని అడిగేను

తాతయ కొంచెం సేపాలోచించి, "మానవులచేత కృత్రిమంగా సృష్టింపబడే వాటిలో వైవిధ్యం వుండకపోవచ్చు మానవ నిర్మితమైన ఓ ఫ్యాక్టరీ ద్వారా మనుషుల యాంత్రికంగా సృష్టించగల్గిన వాడు మనుష్యులంతా మూసలో పోసినట్లుగా ఒకేరూపంలో, ఒకే రకమైన తెలివితేటలు కలిగివుండేటందుకవకాశముంటుంది అలా కాని నాడు ఈ వైవిధ్యం అనివార్యమవుతుం . మనుష్యులు ప్రకృతి ప్రసాదించిన వనరుల్ని ఉపయోగించి, శాస్త్రీయకంగా నేడు ఎన్నింటినో కృత్రిమంగా సృష్టించగలుగుతున్నాడు. కాని ప్రకృతిని మాత్రం మనుషులు సృష్టించలేకపోతున్నారు అందుచేత ఈ సృష్టిలో వైవిధ్యం అనివార్యమవుతోంది" అని అన్నారు.

"మనిషికన్నా విశేషంగా, తెలివిగా పని చేసే కంప్యూటర్లను సృష్టించిన మనిషి మనుష్యుల దర్నీ ఒకే రూపంలో, ఒకేరకమైన తెలివితేటలుగలవాళ్ళుగా సృష్టించలేడంటావా" అని అడిగేను

"మూర్తీ ఇక్కడే నువ్వో విషయం విస్మరించి మాట్లాడుతున్నావు కంప్యూటర్ల బ్రెయిను మనుష్యుల బ్రెయిన్‌కన్నా శక్తివంతమయినదిగా కనిపిస్తున్నా నిజానికి కంప్యూటర్లను తయారు చేసింది మనిషి బ్రెయినన్న సంగతి మనం విస్మరించకూడదు అయితే మనిషి బ్రెయిన్ని ఎవరు సృష్టించారో మనకు తెలియదు ఈ విశ్వాన్ని సృష్టించినది పరబ్రహ్మ అని ఆస్తికుల విశ్వాసం. నాస్తికులు ఇదంతా ఒక క్రమబద్ధమైన పరిణామ క్రమంలో ఏర్పడిందంటారు. వాళ్ళు దైవంయొక్క ఉనికిని విశ్వసించరు ఇంతకి కంప్యూటర్ అనేది - దానికి నిర్దేశించిన పని తప్పితే మరో పనిని స్వయంగా చెయ్యలేదు. దానికి జీవంలేదు అది యంత్రం అది మనిషి ఆజ్ఞలకు లోబడి పనిచేస్తూ వుంటుంది. అంతే మరి మనిషి ఎవరి ఆజ్ఞలకు లోబడి పనిచేస్తున్నాడనేది పరిశోధించాల్సిన విషయం ... నీకు దైవంపై విశ్వాసం వుందా" అని అడిగేడు తాతయ్య.

"నాకు దైవంపై విశ్వాసం లేదు. ఒకవేళ దైవమే ఈ సమస్తమైన సృష్టికి కారణభూతుడైనట్లయితే ఈ మానవ సమాజంలో అందమైన వాళ్ళను, అందవిహీనులను, అంగవైకల్యం గలవాళ్ళను, తెలివైనవాళ్ళను తెలివి తక్కువ వాళ్ళను, సన్మార్గులను, దుర్మార్గులను ధనవంతులను, దరిద్రులను ఇట్లా ఎన్నో వ్యత్యాసాలతో సృష్టించుండేవాడు కాడు. ప్రకృతి పరిణామక్రమంలో మానవసృష్టి ఒక యాక్సిడెంట్. అందుకనే మానవ సమాజంలో ఇంతటి వైవిధ్యం కనిపిస్తోంది" అని అన్నాను.

"ఏ కూతురు సుందరి నిన్ను ప్రేమించిందిగాని నీ భార్యను పోలలేదు ఇందుకు హేతువేమిటంటావు" అనడిగేడు తాతయ్య.

"ఇందుకు కారణాన్ని సైంటిఫిక్‌గా వివరించగలిగేటంతటి శాస్త్రవిజ్ఞానం పొందాల ఆసక్తి కూడా నాకు లేదు ... ఇప్పుడు నాకుగల ముఖ్యమైన సమస్య సుందర్ని తగిన వాడికిచ్చి ఎలా పెళ్లిచెయ్యడమన్నదే" అని అన్నాను.



"తగినవాడూ అంటే నీ ఉద్దేశ్యం? ... నాకు తెలుసుగా ... వరుడు బాగా పైగా బాగా కలిగుండే ఉద్యోగయి వుండాలి. పెళ్ళాన్ని ప్రేమతో చూసేవాడవాలి! .... ఏ బాదర బందీ బాధ్యతలు లేనివాడయి వుండాలి. పెళ్ళాం తరఫువాళ్ళని తప్పితే తన వాళ్ళను ఆదరించ కూడదు!.... తమ అల్లుళ్ళు ఇటాంటి లక్షణాలు కలవాళ్ళయి వుండాలని ఆడపిల్లల్ని కన్న చాలామంది తల్లిదండ్రుల యొక్క కాంక్ష! ఇల్లాంటి స్వార్థపూరితమైన ఆకాంక్ష కారణంగానే పోటీ పెరిగి వరకట్న దురాచారం నానాటికీ మరింతగా వెల్లివిరిసిపోతోంది!" అని అన్నాడు తాతయ్య.

"ఏదయినా మంచి కథ చెప్పమంటే ఉపన్యాస ధోరణిలో నువ్వు ఇవాళ నాకు హితోపదేశం చేస్తున్నావేమిటి తాతయ్యా? నీకివాళ కథ చెప్పటం ఇష్టం లేదా?" అనడిగేను కాస్త చిరాగ్గా.

తాతయ్య ఓసారి భారంగా నిట్టూర్చి "లేకేం ఇప్పుడు నేను కథే చెప్తున్నాను. ఇది నీ కుమార్తె పెళ్లికథ!" అని కొంచెం సేపాగి, గొంతుక సవరించుకుని "డాక్టర్ ప్రసాద్‌ని ఎరుగుదువు కదూ? మన పొరుగింట్లో ఈ మధ్యే దిగేడు. అతడు నీ కూతురు సుందరిని పెళ్లి చేసుకోనేటందుకు సుముఖంగా ఉన్నాడని నేనంటే నువ్వు నమ్ముతావా?" అనడిగేను.

నేనెంతో ఆశ్చర్యంతో "ఇది నమ్మశక్యం కాని విషయం" అని అన్నాను.

"నిజమే. నమ్మశక్యం గాని విషయమే! కాని డాక్టర్ ప్రసాద్ గంటక్రితం నా దగ్గర కొచ్చి 'సుందర్ని నాకిచ్చి వివాహం చేసేటందుకు మీకేమయినా అభ్యంతరముందా?' అనడిగేడు నన్ను. ఇప్పుడు నువ్వాశ్చర్యపోయినట్లే అలా అతనడిగేసరికి, నేనూ ఆశ్చర్యపోయేను. ఒక మెడికల్ గ్రాడ్యుయేట్. ప్రభుత్వాసుపత్రి డాక్టరు. కట్నపిశాచం గజ్జెకట్టి విశృంఖలంగా నర్తిస్తున్న ఈ రోజుల్లో ఇలా ఇంటికొచ్చి సుందరిలాంటి దాన్ని పెళ్ళాడతానంటే ఆశ్చర్యం కదూ మరి! డాక్టర్ ప్రసాద్ మూడేళ్ళ క్రితం మూడు లక్షల రూపాయలు పుచ్చుకొని ఓ అందాలభామను పెళ్ళాడేడట! ఒక ఏడాదయేసరికి ఆ భామకు ప్రసాద్‌తో కాపురం నచ్చలేదట. డాక్టర్ ప్రసాద్‌కి విడాకులిచ్చి, ఓ అమెరికన్‌ని వివాహం చేసుకొని స్టేట్సుకి వెళిపోయిందట! ఓ కోటీశ్వరుని కూతురట ఆమె. మరామె ఏం చేసినా చెల్లుతుందిగా సరే, ఆ విషయం అలాగుంచు. సుందరి మా ఇంట్లో పాడుతూండే పాటల్ని రోజూ వింటూన్న డాక్టర్ ప్రసాద్ మన సుందరి గాన మాధుర్యాన్ని గురించి వివశుడయినాడు. సౌందర్యమంటే కళ్ళతో చూసేది మాత్రమే కాదని అసలు నిజమైన సౌందర్యాన్ని గాంచగల్గే శక్తి మనస్సుకి మాత్రమే వుంటుందని అతడు తెల్సుకున్నాడు. సుందరి సౌందర్యమంతా ఆమె గాన మాధుర్యంలోనే యిమిడి వుందని అతడి అభిప్రాయం. అందుకనే వచ్చేడు పిల్లనిమ్మని అడగడానికి. నువ్వు వచ్చేక రమ్మనమని చెప్పేను. బహుశా కాస్సేపటిలో అతడు రావచ్చు. ఏమంటావు సుందర్ని అతడికిచ్చి పెళ్లి చేద్దామా? నీ అభిప్రాయం ఏమిటి?" అనడిగేడు తాతయ్య.

కాంప్లెక్స్

—మల్లిక్




ఏమని సమాధానమివ్వాలమా అని నేనాలోచిస్తుండగానే డాక్టర్ ప్రసాద్ వచ్చేడు.

వస్తూనే "నమస్కారమండీ మూర్తిగారు! నేనింతకు మీ ఇంటికి వచ్చేను అప్పుడు మీరు ఇంటిదగ్గర లేరు. నేనెందుకు వచ్చినదీ యీ పాటికి మీ తాతయ్యగారు మీకు తెలియజేసే వుంటారు" అని అన్నాడు డాక్టర్ ప్రసాద్.

విష్ చేసి కూర్చోమన్నాను. అతను కూర్చున్నాక "మా సుందరి మీకు నచ్చిందా?" అని అడిగేను.

"నచ్చబట్టే కన్యాదానమివ్వమని మిమ్మల్ని అర్థించేటందుకు వచ్చేను" అని అన్నాడు.

"సుందరి మీ కళ్ళకు నచ్చిందంటే నేను నమ్మలేకపోతున్నాను" అని అన్నాను.

"సుందరి సౌందర్యాన్ని నేను నా మనోనేత్రాలతో వీక్షించేను. నాకు నచ్చిందామె. ఆమె గాన మాధుర్యంలో నా జీవితం పునీతం కాగలదనే విశ్వాసం నాకేర్పడింది. ధనాన్ని ఆశించి, ఈ బాహ్యదృష్టికి అందంగా కనిపించే ఓ వయ్యారిభామను పెళ్లి చేసుకొని మోసపోయేను ఈ జీవితంలో మళ్ళీ మరోసారి ఈ విధంగా మోసపోవడం నాకిష్టం లేదు. అన్ని విషయాలు బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను. మీరు సమ్మతిస్తే మీ అమ్మాయి సుందరిని నేను వివాహం చేసుకుంటాను."

"ఏమిటో! నేను నమ్మలేకపోతున్నాను. నాకేదో ఆ మానంగావుంది."

"నన్ను నమ్మండి నేను మీ అమ్మాయికి అన్యాయం చెయ్యను. బాహ్యసౌందర్యానికి నోచుకోని మీ అమ్మాయిని, నాబోటి డాక్టరొకడు పెళ్లాడతానంటే మీరే కాదు - ఎవరైనా అనుమానిస్తారు!... నేను తలుచుకుంటే మీ అమ్మాయిని ప్లాస్టిక్ సర్జరీతో ఓ సౌందర్యవతిగా రూపొందించివేయగలను!.... కాని నేనాపని చెయ్యను శారీరకమైన బాహ్యసౌందర్యాన్ని గాంచి నేనొకసారి మోసపోయేను. మరొకసారి మోసపోయేటందుకు నేను సిద్ధంగా లేను. నన్ను ముగ్ధుణ్ణి చేసే గానసౌందర్యం మీ సుందరిలో వున్నది. అందుకనే మిమ్మల్ని అర్థిస్తున్నాను. కన్యాదానం చెయ్యమని!" అని వినయంగా అర్థించేడు డాక్టర్ ప్రసాద్.

నేటి పరిస్థితులలో ఈ సంఘటన అవాస్తవికమైనదిగా ఎవరికైనా గోచరించవచ్చు కాని ఇది వాస్తవం!

డాక్టర్ ప్రసాద్ నాకు అల్లుడయేడు! ❋